ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల
5★★★ జిల్లా వార్తలు
శుక్రవారం 30 ఆగస్టు 2024



ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం
● పలు పాఠశాలల్లో వేడుకలు 8లో..

కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నల సమస్యలు పరిష్కరించాలి : బండి సంజయ్ 8లో..

రుణమాఫీకి ఇంటింటి సర్వే



ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లిలో సర్వే చేస్తున్న అధికారులు

- మాఫీ వర్తించని రైతుల వివరాలు యాప్‌లో నమోదు
- జిల్లాలో ఇప్పటికే హెల్ప్‌డెస్క్‌ల ద్వారా దరఖాస్తుల స్వీకరణ
- జిల్లాలో 1992 హెల్ప్‌డెస్క్‌లో దరఖాస్తులు
- జిల్లాలో మూడు విడతల్లో రూ. 346.16 కోట్లు రుణమాఫీ

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

రైతులకు వ్యవసాయ రుణాలను మాఫీ చేసి రుణవిముక్తులను చేసే క్రమంలో ప్రభుత్వం ప్రకటించిన రూ.2 లక్షల రైతు రుణమాఫీకి అర్హత కలిగి ఉన్నా మాఫీకి వర్తించని రైతుల కోసం జిల్లాలో ఇంటింటి సర్వే కొనసాగుతోంది. జిల్లాలో ఆర్హులై ఉండి రేషన్ కార్డు లేక, ఇతర కారణాలతో రుణ మాఫీ వర్తించని రైతుల నుంచి ప్రత్యేక శిబిరాల ద్వారా వ్యవసాయ అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తుల ద్వారా రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం ఇంటింటికి వెళ్లి వివరాలను యాప్ ద్వారా నమోదు చేస్తున్నారు. జిల్లాలో రుణ మాఫీ కాని వారి నుంచి స్వీకరించిన దరఖాస్తులు ఇప్పటి వరకు 1,992 ఉన్నాయి. ఇందులో సామూహిక కుటుంబానికి సంబంధించిన అంశంగా ఉన్న దరఖాస్తులు 916, రూ.2 లక్షలకు పైగా ఉన్న వారి నుంచి 17 దరఖాస్తులు, వివరాలు లేకపోవడం సంబంధించి 218 దరఖాస్తులు, అధార్‌కు సంబంధించిన సమస్యతో వంద దరఖాస్తులు, పేర్లు సరిగా లేకపోవడం 253 దరఖాస్తులు, బ్యాంకులో ఉన్న సమస్యలతో 67 దరఖాస్తులు, సింగిల్ విండోకు సంబంధించిన సమస్య దరఖాస్తు ఒకటి, పట్టాదారు పాసు పుస్తకానికి సంబంధించిన 343 దరఖాస్తులు , డీబీటీకి సంబంధించి 46, ఇతర సాంకేతిక సమస్యలతో 36 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తుల వారీగా వ్యవసాయ శాఖ అధికారులు రైతు భరోసా, పంట రుణమాఫీ యాప్‌లో వివరాలను నమోదు చేస్తున్నారు. రుణాలు ఉన్న భార్యాభర్తలనే కాకుండా 18 ఏళ్ల నిండిన వారి కుటుంబ సభ్యుల ఫొటోలు తీసుకుంటున్నారు. కుటుంబ యజమాని, తన రుణఖాతా, బ్యాంక్ వివరాలతో పాటు కుటుంబ సభ్యుల వివరాలను ఇష్టపూర్వకంగా రాసి ఇస్తున్నట్లుగా స్వీయ ధృవీకరణ పత్రం, మొబైల్ నెంబర్‌తో పాటు పంచాయతీ కార్యదర్శి ధృవీకరణతో వివరాలు సేకరిస్తున్నారు.



ఇల్లంతకుంటలో సర్వేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

మండలాల వారీగా రుణమాఫీ ఇలా...

మండలం	రైతులు	మొదటి విడత	రైతులు	రెండవ విడత	రైతులు	మూడవ విడత
వేములవాడ	2365	రూ 13905700	1248	రూ 123422192	792	రూ 92140434
వేములవాడ రూరల్	448	రూ 25456380	214	రూ 21906389	148	రూ 17326051
కోనరావుపేట	2681	రూ 153840188	1185	రూ 110584375	765	రూ 83957064
చందుర్తి	640	రూ37834539	343	రూ 34094636	239	రూ 31105433
రుద్రంగి	1636	రూ 95081654	916	రూ 85133402	496	రూ 48318614
ముస్తాబాద్	2681	రూ 151134043	1415	రూ 140007201	1008	రూ 127964927
ఎల్లారెడ్డిపేట	2862	రూ 1665516607	1230	రూ 114694288	665	రూ 73111920
ఇల్లంతకుంట	2455	రూ 145904975	1270	రూ 124095528	807	రూ 92891562
గంభీరావుపేట	2667	రూ 137853342	1058	రూ 98014182	592	రూ 73041000
సిరిసిల్ల	1627	రూ 90431451	1176	రూ 106551321	606	రూ 73481151
తంగళ్లపల్లి	1364	రూ 80868981	809	రూ 85007408	554	రూ 71402274
వీర్నపల్లి	671	రూ 36137650	245	రూ 22196393	159	రూ 18625650
మొత్తం	23907	రూ 1360413202	12202	రూ 1177684656	7783	రూ 93422598

● జిల్లాలో రూ 346.16 కోట్లు మాఫీ

జిల్లాలో రూ. 2లక్షల వరకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీకి సంబంధించి 43,773 మంది రైతుల ఖాతాల్లో రూ 346.16 కోట్లు జమ చేశారు. జిల్లాలో 65 వేల మంది రుణాలు తీసుకోగా సాంకేతిక కారణాల వల్ల కొంత మేరకు అర్హులై ఉండి అందుకోలేకపోయారు. రుణమాఫీలో మొదటి విడతలో 23,907 మంది రైతులకు రూ.136.04 కోట్లు, రెండవ విడతలో 12,202 మంది రైతులకు రూ.117.76 కోట్లు, మూడవ విడతలో 7,783 మంది రైతులకు రూ.93.04 కోట్లు రుణమాఫీ జరిగింది. ఎక్కువ శాతం మాఫీ కాని రైతుల్లో అధార్, బ్యాంక్ పాసుపుస్తకాల్లో తేడాలు ఉండడం రేషన్‌కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు సరిగా లేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయి. దీనికి సంబంధించి సమస్యలను పరిష్కరించే దిశగా ఈ నెల 21 నుంచి దరఖాస్తులను స్వీకరించి ఇంటింటి సర్వే చేస్తున్నారు. కుటుంబ నిర్ధారణ తరువాత వారికి కూడా రుణమాఫీ జరుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. రుణమాఫీ కానీ రైతులు తిరిగి రుణాలు పొందడానికి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉంది. రుణమాఫీ అయిన రైతులు బ్యాంకుల వద్ద రుణాల కోసం బారులు తీరుతున్నారు. కొత్త నిబంధనలతో కొంత ఆలస్యం అవుతుందని చర్చించుకుంటున్నారు. సహకార సంఘంతో పాటు వాణిజ్య బ్యాంకుల్లోనూ రుణాలు పొందడానికి బ్యాంకుల్లో సిబ్బంది కొరత ఇతర కారణాలతో ఆలస్యం అవుతుందని రైతులు వాపోతున్నారు. సహకార సంఘాల్లో అప్పులు తీసుకున్న రైతుల నుంచి ష్యూరిటీలు తీసుకోవడంతో ఇబ్బంది పడుతున్నారు.



ఎల్లారెడ్డిపేటలో సర్వే చేస్తున్న అధికారులు

ఇందిర మహిళా శక్తి ద్వారా కోళ్ల పంపిణీ

- జిల్లాలో 5,500 కోళ్లు అందజేత



కోళ్లను పంపిణీ చేస్తున్న డీఆర్‌డీవో శేషాద్రి

సిరిసిల్ల, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ఇందిర మహిళాశక్తి కార్యక్రమంలో భాగంగా ముస్తాబాద్, కోనరావుపేట, తంగళ్లపల్లి, వేములవాడ రూరల్, బోయినపల్లి, గంభీరావుపేట, చందుర్తి మండలాల్లో గురువారం స్వశక్తి సంఘాలకు పెరటి కోళ్ల పెంపకం సంబంధించి 5,500 సోనాలి బ్రీడ్ కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో శేషాద్రి మాట్లాడుతూ మహిళలు అర్థిక స్వావలంబనలో భాగంగా పెంచుకునే స్థలాన్ని పరిగణలోకి తీసుకుని రూ.35 నుంచి 50 కోళ్ల పంపిణీ చేసినట్లు తెలిపారు. పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోని కోళ్లను పెంచి ఆర్థికాభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో శ్రీనివాస్, డీపీఎంలు పద్మయ్య, సుధారాణి ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయం తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

తంగళ్లపల్లి, ఆగస్టు 29: తంగళ్లపల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, రికార్డ్సను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారితో మాట్లడి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. మీ సేవ దరఖాస్తులను త్వరతగతిన పరిశీలించి పరిష్కారించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జయంత్‌కుమార్ ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

ఇల్లంతకుంట, ఆగస్టు 29: మండల కేంద్రంలోని కేరళ మోడల్ పాఠశాలలో విద్యార్థులకు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ అవగాహన సమావేశం నిర్వహించారు. విద్యార్థులు బ్యాడ్‌టచ్, గుడ్‌టచ్‌లపై అవగాహన పెంచుకోవాలని, ఎవరైన వేదింపులకు గురయితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

● శ్రీస్వామివారికి ఘనంగా లక్ష బిల్వార్చన



రాజన్నను దర్శించుకుంటున్న భక్తులు

వేములవాడ కల్చరల్, ఆగస్టు 29 : వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయంలోకి చేరుకుని పార్వతిపరమేశ్వరులను దర్శించుకున్నారు. కోడెమొక్కులు చెల్లించుకున్నారు. ఆరుద్ర నక్షత్రం సందర్భంగా రాజన్నకు 5.30 గంటలకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించిన అర్చకులు తదుపరి లక్ష బిల్వార్చన గావించారు. సాయంత్రం 6.05 గంటలకు శ్రీస్వామి వారి కల్యాణ మంటపంలో సదస్యము చేపట్టారు.

రేషన్ డీలర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్ల రెవెన్యూ డివిజన్‌లో 58 ఖాళీలు

సిరిసిల్ల, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఇల్లంతకుంట, గంభీరావుపేట, ముస్తాబాద్, సిరిసిల్ల, తంగళ్లపల్లి, వీర్నపల్లి, ఎలారెడ్డిపేట మండలాల్లో ఖాళీగా ఉన్న రేషన్ దుకాణాల డీలర్ల భర్తీకి దరఖాస్తులను అహ్వానిస్తూ గురువారం ఆర్డీవో నోటిఫికేషన్ జారీ చేశారు. ఇల్లంతకుంట మండలంలో గాలిపల్లి, అరెపల్లి, గొల్లపల్లి, పత్తికుంటపల్లి, గంభీరావుపేట మండలంలో గంభీరావుపేటలో రెండు, దమ్మన్నపేట, లక్ష్మీపూర్, రాజుపేట, ఒడ్డెర కాలనీ, ముస్తాబాద్ మండలంలో ముస్తాబాద్, పోత్గల్‌లో రెండు, గూడూరు, నామాపూర్, సేవాలాల్ తండా, వెంకట్రావుపల్లి, సిరిసిల్ల పట్టణంలో 11 ఖాళీలు, రగుడు, సర్థాపూర్, ముష్టిపల్లి, చిన్నబోనాల, చంద్రంపేట, పెద్దూర్, తంగళ్లపల్లి మండలంలో తంగళ్లపల్లి, నేరేళ్ల, చిన్న లింగాపూర్, పద్మనగర్, ఇందిరానగర్, గండి లచ్చపేట, వేణుగోపాల్‌పూర్, కేసీఆర్‌నగర్, దేశాయిపల్లి, ఇందిరా నగర్ (జిల్లెల్ల), బాలమల్లుపల్లె, పాపాయ్యపల్లె, ఇందిరమ్మ కాలనీ, నర్సింహులపల్లె, వీర్నపల్లి మండలంలో వీర్నపల్లి గర్జనపల్లి, ఎల్లారెడ్డిపేట మండలంలో అల్మాస్‌పూర్, తిమ్మాపూర్, బొప్పాపూర్, హరిదాస్‌నగర్, దుమాల, రాగట్లపల్లి, పోతిరెడ్డిపల్లిలో ఖాళీలు ఉన్నాయి. ఖాళీల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీ, రిజర్వేషన్లతో పాటు మహిళలకు రిజర్వేషన్లు కల్పించారు. 18 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఉండి, పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు సంబంధింత అర్హత లతో ఈ నెల 29 నుంచి వచ్చే నెల 4వ తేదీలోగా తహసీల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వీరికి సెప్టెంబరు 14న రాత పరీక్ష నిర్వహించనున్నారు.

'అన్నపూర్ణ'కు కొనసాగుతున్న ఎత్తిపోతలు

ఇల్లంతకుంట, ఆగస్టు 29: ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి నీటి ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. 3.5 టీఎంసీల సామర్థ్యం ఉన్న రిజర్వాయర్‌లో 3.16 టీఎంసీల నీరు చేరింది. మధ్యమానేరు ద్వారా 6,400 క్యూసెక్కుల నీటిని రెండు పంపుల ద్వారా ఎత్తిపోస్తుండగా, ఎగువన ఉన్న రంగనాయకసాగర్‌కు 6,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు..

మిడ్ మానేరుకు 6,300 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

బోయినపల్లి, ఆగస్టు 29: మిడ్ మానేరు ప్రాజెక్టులోకి ఎల్లంపల్లి నుంచి గాయత్రి పంప్ హౌస్ ద్వారా 6,300 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దిగువకు ఎల్ఎండి ప్రాజెక్టు ఐదు గేట్ల ద్వారా 14,600 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతుండగా, అన్నపూర్ణ రిజర్వాయర్‌కు 6400 క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318 మీటర్లకు గాను ప్రస్తుతం 313.02 ఉండగా, నీటి నిల్వ సామర్థ్యం 27.54 టీఎంసీలకు ప్రస్తుతం 16.43 టీఎంసీల మేర ఉంది.

ఓటర్ జాబితా రూపొందించాలి

సిరిసిల్ల కలెక్టరేట్, అగస్టు 29: గ్రామపంచాయతీల వారీగా ఓటర్ జాబితాలను రూపొందించడంతో పాటు పోలింగ్‌స్టేషన్‌లు, ఎన్నికల సిబ్బందిని గుర్తించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ పార్థసారథి ఆదేశించారు. సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌తో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పనికి సంబంధించిన షెడ్యూల్ ఉందని దాని ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. ఓటర్ జాబితా తయారీ, మ్యాపింగ్ పనులు చేసేందుకు ప్రతి మండలంలో డేటా ఎంట్రీ ఆపరేటర్, కంప్యూటర్ ఇంటర్నెట్ సదుపాయం ఉండేలా చూసుకోవాలని సూచించారు. అన్ని మండలాల్లో కావాల్సిన అధికారులు, సిబ్బంది ఉన్నారో లేదో తెలుసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా వారు ఇచ్చిన ఓటర్ జాబితాలకు అనుగుణంగా గ్రామాల వారీగా లిస్టులను సిద్ధం చేయాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో 600నుంచి 650 మంది ఓటర్లు ఉండేలా చూసుకోవాలన్నారు. ఓటర్లను బట్టి కేంద్రాలను సిద్ధం చేయాలన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అదనపుకలెక్టర్

6 నుంచి ఓటర్ జాబితా ప్రదర్శించాలి

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వార్డుల వారీగా రూపొందించిన ఫొటోలతో కూడిన ఓటర్ జాబితాను సెప్టెంబర్ 6వ తేదీ నుంచి అన్ని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రదర్శించాలని సెప్టెంబర్ 7వ తేదీ నుంచి 13 వరకు ఓటర్ జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు స్వీకరించాలని అలాగే సెప్టెంబర్ 9,10వ తేదీల్లో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలతో జిల్లాస్థాయి ఎన్నికల అధికారులు ఎంపీడీవోల అధ్వర్యంలో మండల స్థాయిలో సమావేశాలను నిర్వహించాలని సూచించారు. అభ్యంతరాలను 19వ తేదీలోగా జిల్లా పంచాయతీ అధికారి ద్వారా పూర్తి చేయాలని, పూర్తి స్థాయిలో వార్డులు, ఫొటోలు, ఓటర్‌జాబితాలను 21వ తేదీ న అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించాలన్నారు.

జిల్లా అధికారులకు ప్రశంసలు


ఓటరు జాబితా తయారీ , పోలింగ్ కేంద్రాల వివరాలు ఎప్పటికప్పుడు రూపొందించడంలో ఉత్తమ ప్రతిభ చూపిన రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారులను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి ప్రశంసించారు. జిల్లాలో గ్రామపంచాయతీలు 260 ఉండగా మొత్తం మెర్జింగ్ ప్రక్రియ పూర్తి అయిందని టీ-పోల్ అప్లికేషన్‌లో 172 పూర్తిచేశామని మొత్తం ఓటర్లు 3లక్షల 49వేల 391 మంది ఉన్నారని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ వివరించారు. ఎన్నికల కమిషన్ అఫ్ ఇండియా 25-04- 2024 ఓటర్ జాబితాను పూర్తి చేశామని వివరించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో డీపీవో వీరబుచ్చయ్య, ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్ ఉన్నారు.

ఆయుర్వేద వైద్యశిబిరం

ఇల్లంతకుంట, ఆగస్టు 29: మండలంలోని పెద్దలింగాపూర్‌లో గురువారం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. మెడ, మోకాళ్ల నొప్పులకు ఉచితంగా ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి కళ్యాణి, జిల్లా ప్రోగ్రాం అధికారి నీరటి తిరుపతి, అనీల్, శారద, మొగిలి, తిరుపతి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ పెంచాలి

● సీఐటీయూ అధ్వర్యంలో ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

సిరిసిల్ల కలెక్టరేట్, అగస్టు 29 : అంగన్‌వాడీ ఉద్యోగులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ టీచర్‌లకు రూ 2లక్షలు, అయాలకు రూ 1లక్ష అందించడంతో పాటు వేతనంలో సగం పెన్షన్‌లను రాష్ట్ర ప్రభుత్వం అందించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ఎదుట గురువారం సీఐటీయూ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలతో కలిసి నాయకులు ధర్నా చేసి జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడు తూ గత 40 సంవత్సరాలుగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా గర్భిణిలు, బాలింతలు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ విద్యాబోధన చేస్తూ అనేక ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములై సేవలందిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులకు నష్టం చేకూర్చే విధంగా గత ప్రభుత్వం జీఓ నంబర్ 10 తీసుకవచ్చిందన్నారు. 65 సంవత్సరాలు నిండిన అంగన్‌వాడీ టీచర్లకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌లో భాగంగా రూ 2లక్షలు, అయాలకు రూ1లక్ష అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఐసీడీఎస్ అధికారులు మాత్రం జీవో 10 ప్రకారమే టీచర్లకు రూ1లక్ష, అయాలకు రూ.50వేలు అందిస్తామని ప్రకటించడంతో వారికి అన్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మంత్రి ప్రకటించిన బెనిఫిట్స్‌లను పెంచి వారిని అదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, సహాయ కార్యదర్శి అన్నల్‌దాస్ గణేష్, అంగన్‌వాడీ టీచర్లు రహీమున్నిసా, సరోజన, తులసమ్మ, కళావతి, శాంత మ్మ, అంగన్‌వాడీ అయాలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యం కేసులో ఒకరికి జైలుశిక్ష

కరీంనగర్ క్రైం, ఆగస్టు 29: విద్యుత్‌ను చౌర్యం చేస్తూ ట్రాన్స్‌కో విజి లెన్స్ పోలీసులకు పట్టుబడిన కేసులో పెద్దపల్లి జిల్లా అంతర్గాం మం డలం పెద్దంపేట గ్రామానికి చెందిన కాంపెల్లి శంకర్‌కు పెద్దపల్లి జిల్లా సెషన్స్ కోర్టు 14,749 రూపాయల జరిమానా లేదా 3 నెలల సాధారణ జైలు శిక్షను విధించినట్లు కరీంనగర్ ట్రాన్స్‌కో విజిలె న్స్ సీఐ ఎండీ షాదుల్లాబాబా తెలిపారు. ప్రజలు విద్యుత్ చౌర్యానికి పాల్పడవద్దని ఆయన కోరారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య


నవీన్(ఫైల్)

వేములవాడ రూరల్, ఆగస్టు 29: మండలంలోని హన్మాజీపేట గ్రామంలో ఓ యువకుడు గురువారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. హన్మాజీపేట గ్రామానికి చెందిన వికృతి నవీన్(27) అనే యువకుడు పెళ్లి సం బంధాలు కుదరడం లేదని మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నాడు. ఒక్కగా నొక్క కొడుకు మృతి చెందడంతో తండ్రి శేఖర్, తల్లి లక్ష్మిలు బోరున విలపించారు. పోలీసులు కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మూడు రోజుల్లో 13 ఆవులు మృతి


మృతి చెందిన ఆవులు

తిమ్మాపూర్, ఆగస్టు 29: ఇటీవల పట్టుకున్న ఆవుల్లో మూడు రోజు ల్లోనే 13 మృతి చెందాయి. కొందరు అక్రమంగా తరలిస్తుండగా మం గళవారం 48 ఆవులను, బుధవారం 24ఎద్దులు, 4 ఆవులను ఎల్ఎండీ పోలీసులు వాహనాల తనిఖీల్లో పట్టుకున్నారు. పట్టుకు న్న పశువులను ఎల్ఎండీ కాలనీలో గల గిరిజా గోశాల ప్రాంగణానికి తరలించారు. ప ట్టుబడ్డ ఆవుల్లో అస్వస్థతకు గురై మంగళవారం 6, బుధవారం 4 ఆవులు మృత్యువాత పడ్డాయి. గోశాల సమీపంలోకి తరలించిన అధికారులు మాత్రం వాటి సంరక్షణను నిర్లక్ష్యం చేయడంతో గురువారం కూడా మరో 3 ఆవులు మృతి చెందాయి. మంగళవారం పట్టుకున్న ఆవులకు పశువైద్యా శాఖ అధికారులు, సిబ్బంది చికిత్స అందించారు. గోశాలకు తరలించిన ఆవులను పట్టించు కోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. పట్టుకున్న పశువులకు మేత వేయడం, నీటిని అందించడం, చికిత్స అందించడంలో నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందాయని చెబుతున్నారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శంకర్, మండల వైద్యాధికారి మౌనిక, సిబ్బంది గురువారం గోవులను పరిశీలించి వాటిని చికిత్స అందించారు.

మద్యం మత్తులో గొంతు కోసుకున్న యువకుడు


గొంతు కోసుకున్న ఖాజా

వేములవాడ, ఆగస్టు 29: మద్యం మత్తులో ఓ యువకుడు గొంతు కోసుకున్న సంఘటన గురువారం వేములవాడలో జరి గింది. స్థానిక జగిత్యాల బస్టాండ్ ప్రాం తంలో నివాసం ఉంటున్న మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఖాజా అనే యువకుడు మద్యం మత్తులో బీరు సీసాతో గొంతు కోసుకున్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. బ్లూకోల్ట్స్ పోలీ సులు వెంటనే అక్కడకు చేరుకొని కాజాను 108లో తిప్పాపూర్‌లోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం కరీంనగర్‌కు తరలించారు. ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు పోలీసులు ఆరా తీస్తున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత


స్వాధీనం చేసుకున్న బియ్యం

ముస్తాబాద్, ఆగస్టు 29: అక్రమంగా తరలిస్తున్న 26 క్వింటాళ్ల రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ముస్తాబాద్ మండలం నామాపూర్ వద్ద బియ్యాన్ని తరలిస్తున్నారనే సమాచారం మేరకు తనిఖీలు చేపట్టగా అక్రమంగా మూడు ఆటోల్లో తరలిస్తున్న 26 క్వింటాళ్ల రేషన్ బియ్యం ను స్వాధీనం చేసుకుని మూడు ఆటోలను సీజ్ చేసి, ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

ఆటోను ఢీకొట్టిన వ్యాన్

హుజూరాబాద్‌రూరల్, ఆగస్టు 29: మండల శివారులోని పెంచి కల్‌పేట సమీపం లోని అన్నదాత సీడ్స్ వద్ద కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై ఆటోను వ్యాన్ ఢీకొట్టిన ఘటన గురువారం చోటు చేసు కుంది. వరంగల్ వైపు వెళ్తున్న ఓ ఆటోను వెనుక నుంచి డీసీఎం వ్యాన్ ఢీకొట్టడంతో పలువురికి గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న బీఆర్ఎస్ యువ నాయకుడు మెలుగు పూర్ణచందర్ తన వాహనాన్ని నిలిపి 108కు సమాచారం అందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

అదుపు తప్పి ఇంటి గోడను ఢీకొట్టిన కారు


ధ్వంసమైన కారు

హుజూరాబాద్‌రూరల్, ఆగస్టు 29: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న మూల మలుపు వద్ద బుధవారం అర్ధరాత్రి ఓ కారు అదుపు తప్పి ఇంటి గోడను ఢీకొట్టింది. అదు పు తప్పిన కారు వేగంగా వచ్చి కళా శాల పక్కన ఉన్న ఇంటి మెట్లను ఢీకొట్టి నిలిచిపో యింది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలయ్యాయి. బ్లూకోల్ట్స్ పోలీ సులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలను నమోదు చేసుకు న్నారు. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులు మద్యం మత్తులో ఉండడం మూలం గానే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీ సులు భావిస్తున్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

- రూ.3 లక్షల విలువైన ఆభరణాలు అపహరణ

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 29: ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రా మంలో ఇంటికి తాళం వేసి ఉన్న రాణవేణి దర్గవ్వ ఇంటిలో గుర్తు తెలి యని వ్యక్తులు గురువారం చోరీకి పాల్పడారు. ఇంటి తాళం పగులకొట్టి లోనికి ప్రవేశించిన చోరులు బీరువా వద్ద ఉన్న తాళాలను తీసుకుని తెరి చారు. భద్ర పరిచిన రూ 3 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణా లతో పాటు రూ10 వేల నగదును అపహరించుకుపోయారు. తిమ్మాపూ ర్‌లోని దర్గవ్వ తన సమీప బంధువు ఇటీవల మృతి చెందడంతో మూడు రోజుల కిందట ఇంటి కి తాళం వేసి వెళ్లారు. గురువారం వచ్చి చూసే సరికి ఇంటి తాళం పగులకొట్టి కనిపించింది. స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్నారు. వేలిముద్రల నిపుణులు నమూనాలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు..

ప్రాజెక్టు	ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	ఔట్ ఫ్లో (క్యూసెక్కుల్లో)	పూర్తి సామర్థ్యం (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)
శ్రీరాంసాగర్	7,534	4,375	80.5	59.766
ఎల్లంపల్లి	2,061	8,730	20.175	16.740
మిడ్ మానేరు	6,300	21,000	27.54	16.43
ఎల్ఎండీ	14.839	239	24.034	10.663

మున్సిపాలిటీలకు కమిషనర్లను నియమించండి

- సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ

జగిత్యాల అర్బన్, ఆగస్టు 29: రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో నూ తనంగా ఏర్పడ్డ మున్సిపాలిటీలకు కమిషనర్లను నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గురువారం లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మున్సిపాలిటీలకు కమిష నర్ల పోస్టులను మంజూరు చేయకుండా కేవలం మేనేజర్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు మాత్రమే మంజూరు చేశారని తెలిపారు. దీంతో ప్రతి మున్సిపా లిటీలో కమిషనర్‌కు చెల్లించాల్సిన సాలరీ ము న్సిపల్ సాధారణ నిధుల నుంచి చెల్లించడంతో అరకొర నిధులు సమకూర్చు కునే మున్సిపాలిటీలపై ఆర్థిక భారం పడే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో నూతనంగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ లు రాష్ట్ర వ్యాప్తంగా 84 ఉన్నాయని అన్నారు. జగిత్యాల నియోజకవర్గంలోని రాయికల్ మున్సిపాలిటీలో సాధారణ నిధులు, కనీసం పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేసుకొనేందు కు కూడా నిధులు కొరత ఉన్న పరిస్థితుల్లో ప్రతి నెలా దాదాపు రూ.2లక్షలు కేవలం మున్సిపల్ కమిషనర్ వేతనం కోసం వెచ్చించడడం బాధాకరం అన్నారు. ఈ మేరకు 84 మున్సిపాలిటీలకు కమిషనర్ పోస్టుల మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

భూ కబ్జాలకు పాల్పడుతున్న ఒకరి అరెస్ట్


మాట్లాడుతున్న ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి

వేములవాడ, ఆగస్టు 29: భూ కబ్జాలకు పాల్ప డుతున్న ఒకరిని అరెస్టు చేసి రిమాండ్ తరలించా మని వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు. గురువారం వేములవాడలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావే శంలో ఆమె మాట్లాడు తూ జీవనోపాధి కోసం కొంతకాలంగా వేముల వాడలోని గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న సాం ధారికారి వీణకు తన అత్తగారి ఊరైన జగిత్యాల జిల్లా కేంద్రంలోని మోచివాడలో ఇల్లు ఉంది. వీణ అత్తగారు ఇల్లును అమ్మడానికి ప్రయ త్నిస్తున్న తరుణంలో ఒటారికారి భూమేశ్ అనే వ్యక్తి తెలుసుకొని మాయమాటలు చెప్పి ఇంటిని తన పేరున రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని ఏఎస్పీ తెలిపారు. అనంతరం భూమేశ్ ఆ ఇల్లును 45 లక్షల రూపా యలకు ఇతరులకు అమ్మాడని తెలుసుకున్న వీణ డబ్బులు అడగగా చాలా రోజులు తిప్పించుకొని 20 లక్షలు మాత్రమే ఇచ్చాడని తెలిపారు. మిగతా డబ్బుల కోసం భూమేశ్‌ను అడుగుతున్నప్పటికీ తనకు రెండు లేదా మూడు లక్షలు ఇస్తేనే మిగతా డబ్బులు ఇస్తానని డిమాండ్ చేశా డని తెలిపారు. లేదంటే చంపుతానని కూడా బెదిరించారని పేర్కొన్నారు. వీణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరిపి భూమేశ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించామని తెలిపారు. ఒటారికారి భూమేశ్ చేతిలో మోసపోయిన బాధితులు కరీంనగర్, సిరిసిల్ల, వేములవాడ పరిధిలో ఉన్నారని వారు నేరుగా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

కోరుట్ల, ఆగస్టు 29: పట్టణంలోని పశువైద్య కళాశాల సమీపంలో జాతీ య రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీ వ్ర గాయాలయ్యాయి. కోరుట్ల పట్టణం నుంచి ఫిరోజ్, ఫిరోజ్ ఖాన్ అను పశు వైద్య కళాశాల విద్యార్థులు ద్విచక్ర వాహనంపై కళాశాలకు వెలుతు న్నారు. మెట్‌పల్లి మండలం కోనరావుపేట గ్రామానికి చెందిన ఎనుగు గం గారెడ్డి అనే వృద్ధుడు ద్విచక్రవాహనంపై కోరుట్లకు వస్తున్నాడు. పశువైద్య కళాశాల సమీపంలో ఉన్న రోడ్డు క్రాసింగ్ వద్ద రెండు వాహ నాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గంగారెడ్డికి ఫిరోజ్‌కు గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించి క్షతగ్రాత్రులను ప్రత్యేక వాహనం ద్వారా కోరుట్ల ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమం గా ఉండడంతో ఇద్దరిని మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్‌కు తరలించినట్లు తెలిసింది. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఒకరిపై కేసు నమోదు

గంభీరావుపేట, ఆగస్టు 29: గంభీరావుపేటలో డీజే సౌండ్స్ పెట్టి ప్రజ లను ఇబ్బందికి గురిచేస్తున్న కామారెడ్డికి చెందిన గురిజాల చందుపై కేసు నమోదు చేసి అతని డీజే సిస్టం, ట్రాలీ ఆటోను సీజ్ చేసినట్లు ఎస్సై బి రామ్మోహన్ తెలిపారు. డీజే సౌండ్ సిస్టం ఎవరైనా పర్మిషన్ లేకుండా ఉపయోగించి ప్రజల కు ఇబ్బంది కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడి మృతి

మల్లాపూర్, ఆగస్టు 29 : మండలంలోని మొగిలిపేట గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పోతూరి శివరామకృష్ణ(30) మృతి చెందినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ గురువారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మెట్‌పల్లి మండలంలోని సత్తక్కపల్లి గ్రామా నికి చెందిన పోతూరి శివరామకృష్ణ ద్విచక్ర వాహనంపై మండలంలోని ధాంరాజుపల్లికి వచ్చాడు. తిరిగి గ్రామానికి వెళ్తున్న క్రమంలో మొగిలి పేట గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న బస్సును తప్పించబోయి ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహ నం అదుపుతప్పి కిందపడ్డాడు. దీంతో శివరామకృష్ణ తీవ్ర గాయాలపా లయ్యాడు. చికిత్స కోసం నిజామాబాద్ ఆసపత్రికి తరలించగా చికిత్స పొం దుతూ గురువారం మృతి చెందినట్లు తెలిపారు. శివరామకృష్ణ తండ్రి పోతూరి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రూ.7,550 పలికిన పత్తి ధర

జమ్మికుంట రూరల్, ఆగస్టు 29: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర .7,550 రూపాయలు పలికింది. గురువారం మార్కెట్ యార్డుకు తొమ్మిది మంది రైతులు 94క్వింటాళ్ల విడి పత్తి విక్రయానికి తీసుకు వచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం పాట ద్వారా గరిష్ఠ ధర 7,550, కనిష్ఠ ధర 6,900 రూపాయలు చెల్లించారు.

కారు షోరూంలో రూ.3.60 లక్షలు చోరీ

-మరో దాంట్లో దొంగతనానికి యత్నం

కరీంనగర్ క్రైం, ఆగస్టు 29: కరీంనగర్‌లో కారు షోరూంలను దొంగలు లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నారు. బుధవారం రాత్రి దొంగలు రెండు కారు షోరూంలలో చొరబడి ఒక షోరూంలో నగదును దొంగిలించుకుపోయారు. కోతిరాంపూర్‌లోని మాలిక్ కియా షోరూం వెనుక వైపున చిన్న తలుపునకు వేసిన తాళం పగులగొట్టిన దొంగలు లోపలికి చొరబడ్డారు. అనంతరం క్యాష్‌కౌంటర్ లాకర్‌లో భద్రపరిచిన 3 లక్షల 60 వేల రూపాయల నగదును ఎత్తుకుపోయారు. బుధవారం రాత్రి 8 గంటలకు నిర్వాహకులు క్యాష్‌కౌంటర్‌లో నగదు భద్రపరచి షోరూం మూసివేసి ఇళ్లకు వెళ్లారు. షోరూం సెక్యూరిటీ సిబ్బంది గురువారం ఉదయం తాళాలు తెరచి లోపలికి వెళ్లగా వెనుక డోర్ తెరచి ఉంది. దీంతో షోరూం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డీకొండ శ్రావణ్‌కు సమాచారం అందించారు. వెంటనే షోరూం నిర్వాహకులు వచ్చి చూసే సరికి క్యాష్‌కౌంటర్‌లోని నగదు కనపడలేదు. ఈ మేరకు కరీంనగర్ ఒకటో ఠాణా పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వేలి ముద్రలు, ఇతర ఆధారాలను సేకరించి సీసీ కెమెరాలను పరిశీలించి విచారణ జరుపుతున్నారు. కాగా కియాకారు షోరూం పక్కనే ఉన్న గ్రీన్‌హోండా షోరూంలో కూడా దొంగలు చోరీకి ప్రయత్నం చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

రౌడీ షీటర్లు సత్‌ప్రవర్తనతో నడుచుకోవాలి

- సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్


రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ చేస్తున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

వేములవాడ, ఆగస్టు 29: రౌడీ షీటర్లు సత్ ప్రవర్తనతో నడుచుకొని జీవితాలను సరిదిద్దుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్ ఆవ రణలో వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్, వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్, బోయినపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు నేరాలలో నింది తులుగా ఉండి రౌడీషీట్లు, హిస్టరీ షీట్లు ఉన్న వారికి ఎస్పీ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసు అధికారులు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని, హాజరుకాని పక్షంలో వారిని బైండోవర్ చేస్తామన్నారు. రౌడీ, హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయభ్రాం తులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరాలకు దూరంగా ఉండటంతో పాటు సత్ప్రవర్తనతో మెదులుతున్న వారిని గుర్తించి వారిపై ఉన్న షీట్‌ను తొలగించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని, గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవస రమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్ డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని తెలిపారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్ఐలు మారుతి, పృథ్వీందర్ గౌడ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

లోన్ యాప్ వేధింపులు..

యువకుడి ఆత్మహత్య

కరీంనగర్ క్రైం, ఆగస్టు 29: లోన్ యాప్ వేధింపులతో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోచమ్మవాడకు చెందిన గూడ సతీష్‌రెడ్డి(43) గురువారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నా డని కరీంనగర్ రెండో ఠాణా పోలీసులు తెలిపారు. మృతుడి భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు వివరాల ప్రకారం సతీష్‌రెడ్డి 10 సంవత్సరాల నుంచి కార్లకు బ్యాంక్ రుణాలను ఇప్పిస్తూ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. నగరంలోని జ్యోతినగర్‌లో కార్యాలయం ఏర్పాటు చేసి అక్కడి నుంచి కార్లకు వివిధ బ్యాంక్‌ల నుంచి రుణాలు ఇప్పిస్తుండేవాడు. లోన్ యాప్‌ల ద్వారా సతీష్‌రెడ్డి వ్యక్తిగతంగా కొంత రుణం తీసుకున్నాడు. సతీష్‌రెడ్డి ద్వారా కొందరు బ్యాంక్‌లలో రుణాలు తీసుకున్న కస్టమర్లు బ్యాంక్‌లకు ఈఎంఐలు చెల్లించడం లేదు. మరో వైపు లోన్‌యాప్‌లో రుణ భారం ఎక్కువైంది. ఇటీవల లోన్‌యాప్‌ల నిర్వాహకులు తీసుకున్న డబ్బులు చెల్లించాలని వేధించారు. దీంతో మనస్తాపం చెందిన సతీష్‌రెడ్డి గురువారం ఉదయం తన కార్యాలయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం సతీష్‌రెడ్డిని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు వెల్లడించారు. సతీష్‌రెడ్డి భార్య ఆమని ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

● పెద్దపల్లి జిల్లాలో యువకుడి ఆత్మహత్యాయత్నం

కాల్వ శ్రీరాంపూర్/ఓదెల: పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన తుండ్ల శ్రీనివాస్ (27) అనే యువకుడు లోన్ యాప్ వేధింపులు భరించలేక బుధవారం అర్ధరాత్రి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కాల్వశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన తుండ్ల శ్రీనివాస్ ఫైనాన్స్, క్రెడిట్ కార్డ్, రెండు లోన్‌యాప్స్‌లో సుమారు 4,80,000 వరకు డబ్బులు తీసుకున్నాడు. డబ్బులు కట్టాలని మనీ యాప్‌వారు, ఫైనాన్స్ వారు వేధించడంతో డబ్బులు కట్టలేక మనోవేదనకు గురయ్యాడు. దీంతో బుధవారం అర్ధరాత్రి ఇంట్లో నుంచి బయలుదేరి ఓదెల మండలం కొలనూరు రైల్వే స్టేషన్ ఆవరణలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించాడు. స్థానికులు గమనించి కరీంనగర్‌కు తరలించారు. ప్రస్తుతం శ్రీనివాస్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మనీ యాప్స్, ఫైనాన్స్ వేధింపుల వల్లనే శ్రీనివాస్ ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్టు అతడి అన్నయ్య రాజు తెలిపారు.

గుడుంబా స్థావరాలపై ఆకస్మిక దాడులు


వీర్నపల్లిలో బెల్లం పానకాన్ని పారబోయిస్తున్న సీఐ శ్రీనివాస్ గౌడ్

సిరిసిల్ల క్రైం, అగస్టు 29: రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ గుడుంబా స్థావరాలపై గురువారం పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో దాడులు నిర్వహించిన పోలీసులు 27 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నారు. 133 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసారు. జిల్లా వ్యాప్తంగా ఒకే రోజు 19 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహా జన్ తెలిపారు. గుడుంబా తయారీ పట్ల కఠినంగా వ్యవహ రిస్తామని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు.

వీర్నపల్లి: గుడుంబా రహిత జిల్లాగా చేయాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు గురువారం తెల్లవారుజామున వీర్నపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగంపేట తండా గుడుంబా స్థావరాలపై సీఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. దాడుల్లో 35 లీటర్ల బెల్లం పానకం, మూడు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని గుడుంబా స్థావరాలను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారుచేసిన, అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటుసారా తయారు చేస్తు న్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

చీటింగ్‌కి పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

సిరిసిల్ల క్రైం, ఆగస్టు 28: చీటింగ్ కేసులో సిరిసిల్ల పట్టణం పెద్దూరు గ్రామానికి చెందిన తుమ్మ విజయ్ కుమార్ (28)అనే వ్యక్తిని గురువారం అరెస్ట్ చేశామని టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. సిరిసిల్లలోని సాయినగర్‌కు చెందిన బుట్టం పద్మకు సంబంధించిన భూమిలో బోరు వేసేందుకు డబ్బులు తీసుకుని మోసం చేసినట్లు తెలిపారు. ఆ డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతానని, చంపుతానంటూ బెదిరించాడన్నారు. డబ్బులు వసూలు చేసిన తుమ్మ విజయ్‌పై పద్మ సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. ఈ మేరకు విజయ్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. పెద్దూర్‌కి చెందిన తుమ్మ విజయ్ అనే వ్యక్తి ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని తనకు ప్రభుత్వ అధికారులు తెలుసని ఏవైనా పనులు ఉంటే చేసి పెడుతా అని నమ్మించి ప్రజలను నమ్మించి డబ్బులు తీసుకొని మోసం చేస్తున్నట్లు తెలిపారు. డబ్బులు అడిగితే ఎస్సీ, ఎస్టీ కేసు పెడతామని, చంపుతానని బెదిరింపులకు పాల్పడుతూ బలవంతంగా డబ్బులు తీసుకుంటున్నాడని, ఎవరైనా బాధితులు ఉంటే సిరిసిల్ల టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీఐ కృష్ణ సూచించారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇద్దరిని గాయపర్చిన కుక్కలు


గాయపడిన బాలుడు

కొడిమ్యాల, ఆగస్టు 29: మండల కేంద్రానికి చెందిన సుల్తాన్ అనే రెండేళ్ల బాలుడిపై కుక్కలు గురువారం దాడి చేసి గాయపరిచాయి. బాలుడు ఇంటి వద్ద ఆడుకుం టుండగా కుక్క దాడి చేసి కుడి చేతిపై గాయపరిచింది. అలాగే చెప్యాల గ్రామానికి చెందిన ఒక మహిళ కొడిమ్యాల గ్రామానికి రాగా ఆమెను మరో కుక్క దాడి చేసి గాయపరిచింది. దీంతో వారు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. గ్రామంలో కుక్కలు దాడి చేసి గాయపర్చడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

వైభవంగా సామూహిక లక్ష బిల్వార్చన

ఓదెల, ఆగస్టు 29: పెద్దపల్లి జిల్లాలోని శైవక్షేత్రమైన భ్రమరాంబ మల్లికార్జునస్వామి క్షేత్రంలో గురువారం సామూహిక లక్ష బిల్వార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు అభిషేకాన్ని నిర్వహించిన అనం తరం హోమం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు హాజరై బిల్వపత్రిని సమర్పించి మొక్కులు చెల్లించారు. అలాగే ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మకర్తలు అరెల్లి మొండయ్య, బత్తుల రమేష్, మాజీ ఆలయ కమిటి చైర్మన్ ఆళ్ల రాజిరెడ్డి, మ్యాడగోని శ్రీకాంత్, చింతం మొ గిలి, కర్రె కుమార్, రాపర్తి మల్లేశం, చింతం వెంకటస్వామి పాల్గొన్నారు.


ఆలయంలో అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

పూడ్చిపెట్టిన మృతదేహానికి పోస్టుమార్టం


పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికితీస్తున్న అధికారులు

మానకొండూర్, ఆగస్టు 29: కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని వెల్ది గ్రామంలో గురువారం రాత్రి పాతిపెట్టిన మృతదేహాన్ని వెలికితీసి వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్ది గ్రామానికి చెందిన చందుపట్ల హర్షవర్ధన్‌రెడ్డి-ప్రత్యూషలు హైదరాబాద్‌లో నివసిస్తున్నారు వీరికి 35 రోజుల క్రితం నెలలు నిండని పాప జన్మించింది. ఆ పాప అనారోగ్యానికి గురి కాగా పలు ఆసుపత్రులలో చికిత్స చేయించారు. ఆ చిన్నారి బుధవారం మృతి చెంది. మృతదేహాన్ని స్వగ్రామమైన వెల్దికి తీసుకవచ్చి రాత్రి 11. 30గంటలకు రైతులు పొలాలకు వెల్లే దారి ప్రక్కన పూడ్చిపెట్టారు. గురువారం మృత దేహం పూడ్చి పెట్టిన విషయం గ్రామంలో వ్యాపించగా అనుమానం రావడంతో గ్రామ కారోబార్ మాశం మహేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక తహసీల్దార్ రాజేశ్వరీ, సీఐ సదన్‌కుమార్, వైద్యులు గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికితీసి అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు.

పాము కాటుకు ఆవు మృతి

ఓదెల, ఆగస్టు 29: మండలంలోని గుండ్లపల్లి అనుబంద గ్రామం కనికాడిపల్లిలో గురువారం కొట్టే ప్రభాకర్ అనే రైతుకు చెందిన ఆవు పాము కాటుకు గురై మృతి చెందింది. తన ఇంటి సమీపంలో ఆవును కట్టేసి ఉండగా చెత్తలో నుంచి వచ్చిన విష సర్పం కాటు వేయడంతో అస్వస్థతకు గురైందని, చికిత్స కోసం సంబంధిత అధికారులకు తెలిపిన కూడా స్పందించలేదని రైతు తెలిపారు. పాలు ఇచ్చే ఆవు మృతి చెందడంతో లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

వినియోగదారులకు నాణ్యమైన

విద్యుత్ సరఫరాకు చర్యలు

- టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ గంగాధర్

గణేశ్‌నగర్, ఆగస్టు 29: అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటున్నట్లు కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వడ్లకొండ గంగాధర్ తెలిపారు. గురువారం ఆయన అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి పనిలో అధునాతన సాంకేతిక పద్ధతులు అవలంబిస్తున్నామని అన్నారు. వినియోగదారుల పనులు ఆలస్యం కాకుండా ఈ -స్టోర్ విధానాన్ని ప్రవేశపెట్టామని, దీనిలో మొత్తం ఆన్‌లైన్‌లో జరుగుతుందన్నారు. అందువల్ల క్షేత్ర సిబ్బంది సమయం ఆదా అవుతుందని, త్వరితగతిన పనులు పూర్తి అవుతున్నాయని వివరించారు. బిల్లింగ్, కలెక్షన్, అంతరాయాలు, ఫిర్యాదుల వివరాలు కమాండ్ కంట్రోల్ లాగా ఒకటే చోట ప్రతి ఒక్కపూర్తి సమాచారాన్ని తెలుసుకొనే వీలుంటుందని ఆయన తెలిపారు. ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే వెంటనే ఆ పోల్ నంబర్ ద్వారా లొకేషన్ మ్యాపింగ్ తెలుసుకొని వెంటనే సిబ్బంది అక్కడికి వెళ్లి సమస్యను త్వరితగతిన పరిష్కరించవచ్చని అన్నారు. దీని ద్వారా అంతరాయాల సమయాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఎస్ఈ తెలిపారు.

బోధనేతర సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి



నిరసన తెలుపుతున్న బోధనేతర సిబ్బంది

గణేశ్‌నగర్, ఆగస్టు 29: శాతవాహన విశ్వవిద్యాలయంలోని బోధనేతర సిబ్బంది తమ డిమాండ్ల సాధనకు గురువారం ఎస్‌యూ పరిపాలన విభాగం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలన్నారు. పాలక మండలిలో బోధనేతర సిబ్బందికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఈహెచ్ఎస్‌ను అమలుపర్చాలని కోరారు. అనంతరం విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోధనేతర సిబ్బంది సంఘం అధ్యక్షుడు వై.కిషోర్, పి.ప్రసాద్, భీమయ్య, టి.రాజేశ్వరి, నర్సయ్య, వసియుద్దీన్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల అధ్యక్షులు సంతోష్, మారుతి, శ్రీకాంత్, జగన్, మాధురి, శేఖర్ పాల్గొన్నారు.

కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ఎప్పుడు..?

» పెరుగుతున్న డ్రాపౌట్స్

» ఆకలితో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు


కథలాపూర్ జూనియర్ కళాశాల

కథలాపూర్, ఆగస్టు 29: మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న ఓ విద్యార్థిని సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న మారుమూల తుర్తి గ్రామం నుంచి ప్రతీదినం వస్తుంది. అక్కడి నుంచి ఉదయం ఏడు గంటలకు ఒకే ఒక బస్సు ఉండడంతో ఉరుకులు పరుగుల మీద కళాశాలకు చేరుకుని పాఠాలు వినాల్సి ఉంటుంది. సాయంత్రం నాలుగు గంటల దాకా భోజనం లేకుండానే నీరసం వచ్చినా పాఠాలపైనే శ్రద్ధ పెట్టాల్సిన పరిస్థితి. ఇది కళాశాలలో చదువుతున్న ఆ విద్యార్థిని సమస్యే కాదు సుమారు 400 మంది ఎదుర్కొంటున్న ఇబ్బందికరమైన దుస్థితి. ఇంటి నుంచి భోజనం తెచ్చుకోలేక, కళాశాలలో మధ్యాహ్న భోజనం లేక ఆకలితో అలమటించాల్సిన దైన్య స్థితి.

● దూర ప్రాంతాల నుంచి..

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు చదువుకునేందుకు బస్సులు, ఆటోల్లో వస్తుంటారు. కళాశాలలో తరగతులు ఉదయం 9 గంటలకే ప్రారంభమవుతున్న నేపథ్యంలో హడావుడిగా విద్యార్థులు చేరుకుంటారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఇళ్ల నుంచి ఉదయం 7 గంటలకే లేచి కనీసం ఇళ్ల వద్ద అల్పాహారం కూడా చేయకుండా వస్తుంటారు. సాయంత్రం దాకా భోజనం లేని కారణంగా నీరసంతో పాఠాలు వినలేని పరిస్థితి ఎదురవుతోంది. ఈ కారణంగా కొందరు విద్యార్థులు కళాశాల చదువులను అర్థాంతరంగానే మానేస్తున్నారు. ఈ క్రమంలో ఏటేటా డ్రాపవుట్స్ పెరిగిపోయి విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోందని అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కళాశాలలో 400 మంది విద్యార్థులు చదువుతుండగా ప్రతీదినం వంద మంది విద్యార్థులు గైర్హాజరవుతున్నారు. గత బీఆర్ఎస్ సర్కారు 2018లో ఈ సమస్యను అధిగమించడానికిగాను కళాశాలల్లోనూ పాఠశాలల్లో మాదిరిగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని ప్రకటించినప్పటికీ హామీని అమలు చేయలేదు. ఓ స్వచ్ఛంద సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని భోజనం పెట్టాలని ప్రతిపాదించినా హామీ నెరవేరలేదు. కనీసం కొత్తగా కొలువైన సర్కారు మధ్యాహ్న భోజనం అమలు చేస్తుందనే ఆశతో విద్యార్థులు నిరీక్షిస్తున్నారు.



హోటల్‌లో భోజనం చేస్తున్నా..

నిజామాబాద్ జిల్లా కమ్మరిపల్లి మండలం కోనాపూర్ నుంచి కళాశాలలో చదువుకునేందుకు వస్తున్నా. ఏడు గంటలకు తప్పితే మరో బస్సు లేక పోవడంతో ఉదయం 9 గంటలకు కళాశాలకు చేరుకుంటున్నా. ఇంటి వద్ద భోజనం చేయలేని పరిస్థితి ఉన్నందు వల్ల కథలాపూర్‌లో హోటల్‌లో మధ్యాహ్నం భోజ నం చేసి కళాశాలలో తరగతులకు హాజరవు తున్నా.

- హరికృష్ణ, బైపీసీ ఫస్టియర్



దూర భారంతో అవస్థలు ..

ప్రతీదినం బస్సులో సుమారు 15 కిలో మీటర్ల దూరం ప్రయాణించి కళాశాలకు చేరుకుంటున్నా. ఆకలితో అలమటించి పాఠాలు వింటున్నా. చదువుకోవాలనే ఆసక్తి ఉండడం వల్ల ఇబ్బందులు ఎదురవుతు న్నప్పటికీ కళాశాలకు వస్తున్నా. రాత్రికి ఇంటికి చేరుకున్నాకే భోజనం చేయాల్సి వస్తోంది. అధికారులు, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

- కోలకాని గంగోత్రి, తుర్తి



విద్యార్థినుల సంఖ్య తగ్గుతోంది..

ప్రభుత్వం కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ప్రవేశ పెట్టి అమలు చేస్తే విద్యార్థులు డ్రాపవుట్స్ కావడానికి ఆస్కారం ఉండదు. భోజనం పెడితే విద్యార్థుల్లో శారీరక, మానసిక శక్తి పెరుగుతుంది. ప్రధానంగా కళాశాలలో విద్యార్థినుల సంఖ్య తగ్గుతోంది. సర్కారు భోజనం ఏర్పాట్లు చేస్తే మరింత మెరుగైన ఫలితాలు వస్తాయి.

- రాజేశ్, కెమిస్ట్రీ లెక్చరర్

మక్తనాయక్ తండాలో తీజ్ ఉత్సవాలు

- పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఖీమ్యానాయక్



తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

గంభీరావుపేట, ఆగస్టు 29: గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మక్త నాయక్ తండాలో గురువారం సాయంత్రం తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ నృత్యాలు ఆట పాటలతో తీజ్ ఉత్సవాలు ఘనంగా సాగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఖీమ్యానాయక్, నాయకులు శ్రీనివాస్ నాయక్, కారోబార్ భీమనాయక్, మాజీ సర్పంచ్, ఆల్ ఇండియా బంజర సేవ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు గోపి నాయక్, అజ్మీరా భాస్కర్ నాయక్, తండ నాయకులు ప్రవీణ్ నాయక్ ,రమేష్ నాయక్, వాళ్య నాయక్, గంగారం నాయక్, గిరిజన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన

సిరిసిల్ల, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): హెచ్ఐవీ, ఎయిడ్స్, సుఖ వ్యాధులకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించే దిశగా మిడ్ లెవల్ హెల్త్ కేర్ ప్రొవైడర్‌లకు శిక్షణ అందించారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో డీఎంఅండ్‌హెచ్‌వో వసంతరావు ఆధ్వర్యంలో హెల్త్ ప్రొవైడర్లకు శిక్షణ ఇచ్చారు. హెచ్ఐవీ, ఎయిడ్స్‌తో మనిషిలోని వ్యాధి నిరోధకశక్తిని నశింపజేసే వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, కలుషితమైన రక్తమార్పిడి, సూదులు, సిరంజిల ద్వారా తల్లి నుండి బిడ్డకు రక్తమార్పిడి ద్వారా వ్యాపించే పరిస్థితులు వంటి వాటిపై అవగాహన కల్పించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి హెచ్ఐవీ పాజిటివ్ గల వ్యక్తి సీడీఫోర్ టెస్ట్ చేయించుకుని తీసుకోవాల్సిన ఆహారం, వ్యాయామం, వంటి వాటిపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వోలు డాక్టర్ ఎస్ రజిత, డాక్టర్ రాజగోపాల్, డాక్టర్ అంజలి, డాక్టర్ నయామా, డీపీఎం సురేంద్రబాబు, డీపీవో ఉమాదేవి, డిప్యూటీ డెమో రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సారా స్థావరాలపై పోలీసుల దాడులు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 29: ఎల్లారెడ్డిపేట మండలం బుగ్గరాజేశ్వరతండాలోని సారా స్థావరాలపై ఎస్ఐ రమాకాంత్ ఆధ్వర్యంలోని పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. పలు ఇళ్లలో సోదాలు జరిపారు. నిల్వ చేసిన బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. రవాణాకు సిద్ధంగా ఉన్న సారా ప్యాకెట్లను స్వాధీనపర్చుకున్నారు. పలువురిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ రమాకాంత్ పేర్కొన్నారు. సారా తయారు, రవాణా, విక్రయాలు సాగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

చందుర్తి ఇన్‌చార్జి ఎంపీడీవోగా నటరాజ్

చందుర్తి, ఆగస్టు 29: చందుర్తి ఎంపీడీవో బండి ప్రదీప్‌కుమార్ సెలవుపై వెళ్లడంతో రుద్రంగి ఎంపీడీవో నటరాజ్‌కు చందుర్తి ఎంపీడీవోగా అదనపు బాధ్యతలను గురువారం స్వీకరించారు. రుద్రంగి ఎంపీఓ సుధాకర్, చందుర్తి ఎంపీఓగా బాధ్యతలను చేపట్టగా, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

చిన్నారికి అనారోగ్యం : ఇబ్బందుల్లో నిరుపేద కుటుంబం

తంగళ్లపల్లి, ఆగస్టు 29: తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మల్యాల రాజు- నవ్య దంపతుల 11 నెలల నిహన్ పేగు ఇన్ఫెక్షన్‌కు గురై బాధపడుతున్నాడు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న బాబుకు చికిత్స కోసం ఇప్పటికే రూ. 5లక్షల ఖర్చు చేశారు. ఆపరేషన్ కోసం రూ. 15లక్షలు ఖర్చు అవుతాయని వైద్యులు తెలిపారు. ఆపరేషన్ చేయించే స్థోమత లేక నిరుపేద దంపతులు విలవిలాడుతున్నారు. ఆపరేషన్‌కు అండగా నిలిచి ఆదుకోవాలని కోరుతున్నారు.

గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినికి సన్మానం

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 29 : తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరిగిన కుంగ్‌ఫూ కరాటే టోర్నమెంట్‌లో సిరిసిల్ల పట్టణం వికాస్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని దూస సుష్మను గురువారం కళాశాలలో యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ నెల 25న కరీంనగర్‌లో షాలిన్ కుంగ్‌ఫూ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కుంగ్‌ఫూ కరాటే టోర్నమెంట్‌లో సుష్మ స్పేరింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపల్ జగన్‌గౌడ్, అధ్యాపకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల కుంగ్‌ఫూ అకాడమి మాస్టర్ ఓరగంటి రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

● సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 29: రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వం హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి అన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం కార్మిక భవనంలో విలేకరుల సమావేశంలో రవి మాట్లాడారు. కురుస్తున్న వర్షాలతో జిల్లాలో డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, చికెన్ గున్యా లాంటి విషజ్వరాలు సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నాయని అన్నారు. దీన్ని ఆధారంగా చేసుకొని ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు రోగుల నుంచి ఆర్థిక దోపిడీ చేస్తున్నారని జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యా .ఆరోగ్య అధికారి దృష్టి సారించాలని అన్నారు. జ్వర పీడితుల నుంచి టెస్టుల పేరిట అనవసరంగా దోపిడీ చేస్తున్న ప్రైవేటు ఆసుపత్రులపై శాఖపరమైన చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. కురుస్తున్న వర్షాలు దానికి తోడు పారిశుధ్యం లోపాలతో దోమలు పెరుగుతున్నాయని అన్నారు. దోమలతో ప్రజలు జ్వరాల పాలు అవుతున్నారన్నారు. ప్రభుత్వం ఆసుపత్రుల లో వైద్యులు, మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు నల్ల చంద్రమౌళి, అజ్జ వేణ, మంత్రి చంద్రయ్య, ఎగబట్టి రాజమౌళి, సదానందం పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాష దినోత్సవం



ఉర్దూ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న విద్యార్థినిలు

వేములవాడ, ఆగస్టు 29 : వేములవాడ పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో గురువారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నామని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు సయ్యద్ సజ్జతుల్లా తెలిపారు. తెలుగు భాషా పండితుడు విజయ్ కుమార్‌ను సన్మానించారు. ఉపాధ్యాయులు రిజ్వానా, విద్యార్థులు ఉన్నారు.

● వీర్నపల్లి : వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లి ఉన్నత పాఠశాలలో తెలుగు భాష దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు వెంగళ శ్రీనివాస్ మాట్లాడుతూ మాతృభాషను కాపాడుకోవాలన్నారు.ఉపాధ్యాయులు కులేరి ప్రేమ్ సాగర్, బలరాం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

● చందుర్తి: చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు భాషాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు ఎన్.భాగ్యలక్ష్మి, కె. నర్మద, పి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

● తంగళ్లపల్లి: తంగళ్లపల్లి మండల కేంద్రంలో సరస్వతి శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

● సిరిసిల్ల రూరల్: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా సాహితి సమితి ఆధ్వర్యంలో గురువారం మాతృభాష దినోత్సవం నిర్వహించారు. జిల్లా సాహితి సమితి అధ్యక్షుడు డాక్టర్ జనపాల శంకరయ్య మాట్లాడుతూ మాతృభాషను సంరక్షించుకునే పద్ధతుల్లో ప్రజలందరూ ముందుకు సాగాలన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 29 : హాకీ క్రీడా మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్‌ను స్ఫూర్తిగా తీసుకొని క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి ఏ రమేష్‌కుమార్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గురువారం సిరిసిల్ల పట్టణం మినీ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ దినోత్సవం వేడుకలను నిర్వహించారు. మినీ స్టేడియంలోని ధ్యాన్‌చంద్ విగ్రహానికి ముఖ్య అతిథి జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్, డీవైఎస్‌వో అజ్మీరా రాందాస్ పూలమాలలు వేసి నివాళులర్పించి, క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా విద్యాధికారి, డీవైఎస్‌వో క్రీడలను ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ఉద్యోగులు, యువతి, యువకులు, విద్యార్థులకు వివిధ విభాగాలలో వాలీబాల్ బాడ్మింటన్, చెస్, షాట్‌పుట్, టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ ఛైర్ పోటీలను నిర్వహించారు. సాయంత్రం మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విజేతలకు జిల్లా విద్యాధికారి మెడల్స్, సర్టిఫికెట్లను బహూకరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్ మాట్లాడారు. యువతి, యువకులు, విద్యార్థులు క్రీడలకు సమయం కేటాయించాలన్నారు. క్రీడలో జాతీయ స్థాయిలో రాణించిన వారికి విద్యా, ఉద్యోగాలలో ప్రాధాన్యతను ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను క్రీడలో రాణించే విధంగా సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు, క్రీడాకారులు, డీవైఎస్‌వో సిబ్బంది పాల్గొన్నారు.

● ముస్తాబాద్ : జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాష దినోత్సవంను మండలంలోని బందనకల్ పాఠశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు వివిధ క్రీడలలో పోటీలు, డ్రాయింగ్ కాంపిటీషన్ ఉపన్యాసం పోటీలు. వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయులు రాములు గిడుగు వెంకట రామమూర్తి గురించి వివరించారు. మాజీ ఎస్ఎంసి ఛైర్మన్ కరెడ్ల రమేష్ రెడ్డి, పీఏసీసీ ఛైర్మన్ మంజుల, ఇంచార్జ్ హెచ్ఎం వెంకటగోపాలచారి ఉన్నారు.

● ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో జాతీయ క్రీడాదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి గురువారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత మాట్లాడుతు ప్రతి ఒక్కరు ఆటలపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. క్రీడాకారులకు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి, బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఫిజికల్‌డైరెక్టర్ సంపత్‌రావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాల వేస్తున్న విద్యాధికారి



వేములవాడలో క్రీడాకారులతో ప్రిన్సిపాల్ శంకర్

● గంభీరావుపేట: మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు క్రీడ పోటీలు , చిత్ర లేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల ఆవరణలో మేజర్ ధ్యాన్‌చంద్‌కు నివాళులు అర్పించారు. ఒలంపిక్ క్రీడల్లో మన భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టిన క్రీడాకారుడిగా ధ్యాన్ చంద్ పేరుగాంచారని, మన భారతదేశానికి ఎన్నో బంగారు పతకాలు తీసుకురావడంలో ధ్యాన్‌చంద్ కృషి ఎనలేనిది అని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు వ్యాయామ ఉపాధ్యాయులు నరేష్‌లు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

● వేములవాడ టౌన్ : విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడాల్లో రాణించి తమ సత్తాను చాటాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్ విద్యార్థులకు సూచించారు. వేములవాడ మండలం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జాతీయ క్రీడాదినోత్సవంలో భాగంగా విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చదువుల్లో పట్టు సాధిస్తూనే క్రీడాల్లో రాణించాలని సూచించారు. క్రీడాల్లో రాణించి తమ కళాశాలకు, తమ గ్రామానికి, తమ తల్లిదండ్రులకు మంచి గుర్తింపును తీసుకురావాలని సూచించారు. వందమీటర్ల పరుగు పందేం, షార్ట్‌ఫుట్ విభాగాల్లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానంలో గెలుపొందిని విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, శ్రీధర్‌రావు తదితరులు ఉన్నారు.

విద్యార్థినిల భద్రతకు అధిక ప్రాధాన్యం

- వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి

వేములవాడ టౌన్, ఆగస్టు 29: విద్యార్థినిల భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని నాంపల్లి నిర్మల హైస్కూల్‌లోని విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శేషాద్రినిరెడ్డి మాట్లాడుతూ ఎస్పీ అఖిల్‌మహాజన్ ఆదేశాల మేరకు పోక్సోపై చైతన్యం అనే కార్యక్రమంపై జిల్లా వ్యాప్తంగా 65 పాఠశాలలు, కళాశాలలో అవగహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. విద్యార్థులు జీవితంలో చక్కటి లక్ష్యాలను ఎన్నుకుని సరైన మార్గంలో శ్రమిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. మైనర్ బాలికలు, చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడే వారికి పోక్సో చట్టం ప్రకారం జీవిత ఖైదు వంటి కఠిన శిక్షలు పడే అవకాశం ఉందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే మహిళలు, విద్యార్థినిలు జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీళ సిబ్బంది రమాదేవి, ప్రియాంక, రోజా తదితరులు ఉన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన

సిరిసిల్ల రూరల్ : బాల బాలికలపై దాడులు జరిగితే బాధ్యులపై పోక్సో చట్టం ద్వారా శిక్షించడం జరుగుతుందని అలాంటి సంఘటనలు జరిగినప్పుడు విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని సిరిసిల్ల ఎస్ఐ మల్లేశంగౌడ్ కోరారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని పెద్దూర్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చట్టం పనితీరుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గుండెల్లి రవీందర్, ఉపాధ్యాయులు తోట శ్రీనివాస్, భాగ్యనగర్ మాధవి, లకావత్ ఉమ, బైరి వాణిశ్రీ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నల సమస్యలు పరిష్కరించాలి

● జన్వాడ అక్రమ కట్టడాలపై సీఎం ఎందుకు స్పందించడం లేదు ● కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



సిరిసిల్లలో టీ తాగుతున్న బండి సంజయ్



ఎల్లారెడ్డిపేటలో కుటుంబాన్ని ఓదార్చుతున్న బండి సంజయ్‌కుమార్

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 29: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం నేతన్నలను ఆదుకోవాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు ఊరగొండ రాజు తండ్రి ఇటీవల చనిపోగా ఆయన కుటుంబంతో పాటు, బూత్ అధ్యక్షుడు పచ్చునూరి సురేష్ తండ్రి చనిపోగా ఈ రెండు కుటుంబాలను గురువారం రాత్రి పరామర్శించారు. అనంతరం సిరిసిల్ల పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జన్వాడ అక్రమ కట్టడాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. చెరువులు, నాలాల కబ్జా చేసిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, దానికి మా పార్టీ వ్యతిరేకం కాదన్నారు. హైదరాబాద్‌లోని సల్కం చెరువును కబ్జా చేసి ఎంపీ అసోద్దీన్ ఓవైసీ కళాశాల భవనాలను నిర్మించాడని వాటిని ఎందుకు కూల్చడం లేదని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ, ఆరు గ్యారంటీలను ప్రజలు మర్చిపోయేందుకు ప్రభుత్వం హైడ్రా కార్యక్రమాన్ని తెరమీదికి తెచ్చారని అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో విలీనం చేసిన ఏడు గ్రామాల ప్రజల డిమాండ్‌ను అమలు చేయడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మోసం చేశాయన్నారు. వారి న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. అనంతరం హైదరాబాద్ వెళ్తూ పాత బస్టాండ్‌లోని ఓ హోటల్‌లో నాయకులతో కలిసి చాయ్ తాగారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రెడ్డబోయిన గోపి, రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బర్కం వెంకటలక్ష్మీ, జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడకండి.. అండగా ఉంటా..

● ఎల్లారెడ్డిపేట: అధైర్య పడకండి... అండగా ఉంటానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ భరోసా కల్పించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన బీజేపీ నాయకుడు నేవూరి దేవేందర్‌రెడ్డి కుటుంబాన్ని గురువారం ఆయన పరామర్శించారు. అనంతరం మండల కేంద్రంలోని బీజేపీ నాయకుడు బందారపు లక్ష్మారెడ్డి, ఎన్ఆర్ఐ శ్రీనివాస్‌ల తండ్రి మల్లారెడ్డి ప్రథమ వర్ధంతి శుక్రవారం జరుగనున్న నేపథ్యంలో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపి, మల్లికార్జున్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ వేణు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్, ఆయా మండల శాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి

ఇల్లంతకుంట, ఆగస్టు 29: రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని అన్నపూర్ణ కల్యాణమండపంలో గురువారం మార్కెట్‌కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఛైర్‌పర్సన్‌గా ఐరెడ్డి చైతన్య మహేందర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్‌గా ఎలగందుల ప్రసాద్‌తో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో రైతాంగ ప్రభుత్వం కొనసాగుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు అలాంటి పరిస్థితులు తలెత్తవన్నారు. రైతుల రుణాలు మాఫీ చేసి సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు పెద్దన్నగా నిలిచాడన్నారు. పదవులు రానివారు నిరుత్సాహపడవద్దని, రాబోవు రోజుల్లో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్‌పర్సన్ ఐరెడ్డి చైతన్యమహేందర్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్ ఎలగందుల ప్రసాద్, జిల్లా వ్యవసాయాధికారి అఫ్జల్‌బేగం, డీఎంఓ ప్రకాష్, కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీలు రమణారెడ్డి, అయిలయ్య, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆనందరెడ్డి, ఏఎంసీ కార్యదర్శి హరినాథ్, డైరెక్టర్లు రజనీకాంత్, రాజేశం, తిరుపతి, సురేందర్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, సత్తవ్వ, వెంకటరెడ్డి, రాంప్రసాద్, నర్సింగం, వీరేశం, రాజిరెడ్డి, రాజవీరులతో పాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

రోడ్ల వెడల్పు చేపట్టాలి

గంభీరావుపేట, ఆగస్టు 29 : గంభీరావుపేట మండల కేంద్రంలో వెంటనే రోడ్ల వెడల్పు వెంటనే చేపట్టాలని ఇండియా ప్రజాబంధు పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రోడ్డు వెడల్పు కార్యక్రమం వెంటనే ప్రారంభించాలని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచి ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కష్టసుఖాలు చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. రోడ్డు వెడల్పు లేక తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా గంభీరావుపేటలో రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక నాయకులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

'రాజకీయ కక్షతో బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడం లేదు'

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 29: సిరిసిల్లలో కేటీఆర్ ఎమ్మెల్యేగా ఉన్నాడన్న రాజకీయ కక్షతో ప్రభుత్వం బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు సుంకపాక మనోజ్‌కుమార్ అన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు, విడదలపై బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండించారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనతో పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని నాశనం చేసేందుకు కంకణం కట్టుకున్నాయని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజల దృష్టిని మార్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రాతో కొత్త నాటకానికి తెరలేపిందని అన్నారు. బతుకమ్మ చీరలపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయాలు తీసుకోక పోవడంతో నేతన్నల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు.

ఈశ్వరగారి ఫౌండేషన్ సాహితీ అవార్డులకు ఎంపిక

వేములవాడ కల్చరల్, ఆగస్టు 29 : వేములవాడలోని ఈశ్వరగారి ముక్తేశ్వరి ఫౌండేషన్ 2023 సంవత్సరం సాహితీ అవార్డులకు పలువురిని ఎంపిక చేసినట్లు ఈశ్వరగారి నరహరి శర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కథల సంపుటి విభాగంలో రూ. మొదటి 10 వేల 116 పురస్కారానికి కె.వి మున్సిపెళ్ళి రచించిన గారడి వాడు ఎంపిక కాగా, ప్రత్యేక పురస్కారం రెండవ బహుమతి రూ. 5 వేల 116కు అమరవాది నీరజ రచించిన ఏడు రంగుల జెండా ఎంపికైనట్లు తెలిపారు. వ్యాససంపుటి విభాగంలో ఆడెపు లక్ష్మీపతి రచించిన దిక్చక్రం మొదటి స్థానం, ప్రత్యేక పురస్కారానికి రాజారామ్‌మోహన్‌రావు రచించిన నవల హృదయం-3 ఎంపికైనట్లు తెలిపారు.

ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందించేందుకు కృషి



బోయినపల్లిలో చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే సత్యం



నిమ్మపల్లిలో చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బోయినపల్లి, ఆగస్టు 29: పేదల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గురువారం బోయినిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి పార్టీలతో సంబంధం లేకుండా కుటుంబ సభ్యుడిగా స్పందిస్తున్నానన్నారు. తమ ప్రభుత్వం పేదల కోసమే ఏర్పడిందని వారి కుటుంబాల్లో వెలుగు నింపేందుకు ప్రత్యేక కృషి చేస్తానన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 156 మంది లబ్ధిదారులకు రూ. 33 లక్షల 46 వేల విలువగల సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీవో జయశీల, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, మాజీ ఎంపీపీ పర్లపెల్లి వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏనుగుల కనకయ్య, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కూస రవీందర్, మండల పార్టీ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, నాయకులు సంబ లక్ష్మీరాజం, నాగుల వంశీ పాల్గొన్నారు.

● తంగళ్లపల్లి : మండల కేంద్రంతో పాటు ఇందిరమ్మకాలనీలలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల నర్సింగంగౌడ్, గడ్డం మధుకర్, పెద్దూరి తిరుపతి, లింగాల భూపతి, చుక్క శేఖర్, మోర లక్ష్మీరాజం, చెన్నమనేని ప్రశాంత్, శ్రీరాం నరేష్, కొంపెల్లి శ్యామ్, దూస మహేందర్ పాల్గొన్నారు.

● కోనరావుపేట: పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుందని కోనరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా అన్నారు. కోనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, జిల్లా కాంగ్రెస్ నాయకులు చేపూరి గంగాధర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. ఆది శ్రీనివాస్‌కు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు భాస్కరరావు, నాయిని ప్రభాకర్‌రెడ్డి, భూషణం, స్వామి, ప్రశాంత్, అజీమ్ పాషా, మానుక సత్యం, బానోతు నరేష్ ఉన్నారు.



తంగళ్లపల్లిలో చెక్కులను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు